keratam.in

# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in

మంగళవారం, 20 జూన్ 2023 08

ఇల్లందు నియోజకవర్గంలో

## బిఎస్పీ జెండా ఎగిరేస్తాం



3

# పోడు భూములకు పట్టాలు ఇంకెప్పుడు ఇస్తారు..?

- తెలంగాణలో హరితహారం పచ్చి మోసం
- జనాలని ఇంకెన్నాళ్లు మోసం చేస్తారు...!!
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల పేరిట గత 18 రోజులుగా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ఎవరూ అందుబాటులో ఉండకుండా ప్రజల సొమ్ముతో విచ్చలవిడిగా కార్యక్రమాలు చేయబడుతూ టైం పాస్ చేస్తున్నారని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో హరితహారం అంటూ హడావిడి చేస్తున్నారని అసలు ఈ హరితహారం ఎందుకు చేస్తున్నారో ప్రజలకు కచ్చితంగా సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో పోడు భూములకు పట్టాలిస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేళ్లుగా పోడు భూములకు పట్టాలు ఇచ్చేంత తీరిక లేకుండా కాలం వెళ్లదీశారని ఎద్దేవా చేశారు.అడవిని నమ్ముకొని జీవనం సాగించే ఆదివాసి బిడ్డలు పోడు చేసుకొని జీవిస్తుంటే వారికి మాత్రం హద్దులంటూ,అటవీ భూమి అంటూ వారిని వేధింపులకు గురి చేస్తున్నారని తప్పుడు కేసులు భరించి వారిని పోలీస్ స్టేషన్ల చుట్టూ,కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో హరితహారం అంటూ చేపట్టే కార్యక్రమం పచ్చి బోగస్ అని అన్నారు.తెలంగాణలో హరితహారం పేరుతో నాటిన మొక్కల వివరాలు...? ప్రస్తుతం ఉన్న మొక్కల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.కెసిఆర్ ప్రభుత్వం చెబుతున్నట్లు తొమ్మిదేళ్లుగా హరితహారం కింద మొక్కలు నాటినట్లు అయితే తెలంగాణ మొత్తం అడవిగా మారుతుందని,చెప్పే లెక్కలకు చూపించే వాస్తవాలకు చాలా తేడా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా పల్లె ప్రకృతి,పట్టణ ప్రకృతి వనం పేరుతో పేదలకు చెందిన అసైన్డ్ భూములను లాక్కున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూములను మాత్రం నచ్చిన వారికి టోకుగా అమ్మేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ కట్టడాలు,ప్రాజెక్టుల విషయానికి వచ్చేసరికి మాత్రం పేదలు,పేద రైతులు నుంచి భూములను నిర్దాక్షిణ్యంగా లాక్కొని వారికి పరిహారం కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు.రానున్న ఆరు నెలల కాలంలో ఎన్నికలు వస్తున్నాయనే ఒకే ఒక కారణంతో సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సాయి, జిల్లా కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వంగా రవిశంకర్, బురికి నౌతన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.





పలు సమస్యలు పరిష్కరించాలని

## ఎండి.రజాక్ జీఎంకు వినతి

**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

సత్తుపల్లిలోని జనరల్ మేనేజర్ కార్యాలయం నందు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ని టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ జి.యమ్ కార్యాలయం నందు కలిసిన సందర్భంగా జేవిఆర్ డిస్పెన్సరీ క్యాజువాలిటీ నందు ఏసి సౌకర్యం ఏర్పాటు చేయగలరని ఈ విషయంపై పలుమార్లు మైన్స్ కమిటీ సేఫ్టీకమిటీలో చర్చించడం జరిగినది. పురోగతి కనపడకపోవడం వలన ఈరోజు వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగినది. దీనిపై జిఎం తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు జేవిఆర్ఓ సిపిఓకి డిస్పెన్సరీలో ఏసి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జేవిఆర్ఓసి ఇన్చార్జి పిట్ కార్యదర్శి తాడూరి ఉపేంద్ర చారి, సెంట్రల్ కౌన్సిల్ నెంబర్ బొంతు రమేష్ బాబు, కిష్టారం పిట్ కార్యదర్శి మురళీకృష్ణ, బాలాజీ, అశ్వక్, ఘనపనేని శ్రీనివాసరావు, యూసఫ్, యాకూబ్, డిస్పెన్సరీ సిబ్బంది అశోక్, సతీష్, రాజేష్, ప్రమీల, ధరణి, నాయక్, డేవిడ్, చిరంజీవి, నరసింహారావు మొదలగు వారు పాల్గొన్నారు.

ఘనంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుని

## జన్మదిన వేడుకలు..

- ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకారం అందించాలి
- లక్ష్మీదేవిపల్లి ఎంఈవో జుంకీలాల్

4



## దేశానికి కాబోయే ప్రధాని రాహుల్

- కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడు
- ప్రజలకు ఏమి చేయాలో మ్యానిఫెస్టో తయారు చేసుకుని కృషి చేస్తున్న విజన్ ఉన్న లీడర్
- రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

2

## కొర్రీలు పెట్టి పేదలకు అన్యాయం చేస్తే

# పోడు పోరాటాలు తప్పవు

- దరఖాస్తుదారులందరికి పట్టాలు జారీ చేయాలి
- పోడు పట్టాల జారీలో దళారీ వ్యవస్థను అరికట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా




**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

పోడు పట్టాల జారీ విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం కొర్రీలు పెట్టి పేదలకు అన్యాయం చేయాలని చూస్తే పోడు పోరాటాలు తప్పవని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో సోమవారం జరిగిన పాల్వంచ మండలం రేగులగూడెం, చంద్రాలగూడెం, చిట్టి రామవరం గ్రామాలకు చెందిన పోడు బాతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోడు సాగుదారులందరికి పట్టాలు జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించి ఆ ప్రక్రియకు పూనుకోవడాన్ని స్వాగతిస్తున్నామని, ఐతే జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పోడు రైతులను ఇబ్బందులకు గురిచేసే చర్యలు సాగుతున్నాయన్నారు. పోడు నుంచి దూరం చేసేందుకు అధికారులు పూనుకోవడంతో బాధిత పేద పోడు రైతులు కోర్టులను ఆశ్రయించి పోడును దక్కించుకున్నారని, దీన్ని సాకుగా చూపుతూ పోడు పట్టాలు ఇవ్వకుండా పేచీలు పెట్టడం సరైందికాదని, న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించడం నేరమా అని అయన ప్రశ్నించారు. ఏజెన్సీలో ప్రతిచెట్టు, పుట్ట అడవిబిడ్డలదేనని చట్టం చేయబడిందని, అందుకు అనుగుణంగా 2006 అటవీహక్కుల చట్టంప్రకారం హక్కులు కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. పోడు పట్టాల జారీ విషయంలో దళారీలు, పైరవీకారును దూరంగా ఉంచాల్సిన భాద్యత ప్రభుత్వ అధికారులపై ఉందని, దళారీలకు ప్రాధాన్యమిస్తూ అనర్హులైన పేదలకు అన్యాయం చేయాలని చూస్తే ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని, ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి 2,99,748 ఎకరాలకు దరఖాస్తు చేసుకున్న వారికి పట్టాలు ఇవ్వడంతోపాటు, కోర్టు కేసులతో నిమిత్తం లేకుండా పోడు సాగుచేసుకుంటూ పొట్టపోసుకునే ప్రతి పేదవాడికి పట్టా ఇవ్వాలని, పేదలకు అన్యాయం చేస్తే జరిగే పరిణామాలకు సంబంధిత అధికారులే పూర్తి భాద్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు భూక్య శ్రీనివాస్, సోందే కుటుంబారావు, బాదిత పోడు రైతులు కుంజ ఈశ్వర్, వజ్జ నారాయణ, ఈసం నారాయణ, కల్తీ భూమయ్య, ఈసం సుందర్రావు, బొమ్మల సురేష్, జబ్బ సత్తెమ్మ, ఈసం వెంకటేశ్వర్లు, ఈసం చిన్న శేషయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు


**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎఐసిసి మాజీ అధ్యక్షులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల పక్షానే పోరాటం చేస్తున్న వ్యక్తి రాహుల్ గాంధీ, దేశ పునాదులను దేశ చరిత్రను దెబ్బతీయాలని చూసే బిజెపి ప్రభుత్వం మీద పోరాడడమే లక్ష్యంగా" భారత్ జోడో యాత్ర చేపట్టారు. మాట ఇస్తే తప్పని మంచితనం, ప్రతి ఒక్కరికి మంచి చేయాలనే తాపత్రయం, నిష్కల్మష హృదయం..నిరాడంబరత్వం, కఠిన శ్రమ..నిరంతరకృషి, దృఢ సంకల్పం..తరగని ఆత్మవిశ్వాసం అని కొనియడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరి, ఎల్డిఎం పినపాక కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మరావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండి గౌస్, చుంచుపల్లి మండల అధ్యక్షులు బిక్షపతి, కొత్తగూడెం యుజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, గరిపేట ఎంపీటీసీ భద్రం, జిల్లా ఓబీసీ నాయకులు అల్లాడి నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, గుమ్మడి శీను, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వంగూరి రేణుక, గాండ్ల సురేష్, ఆదరి కొమరయ్య, ప్రశాంతి నగర్ ఉప సర్పంచ్ ఆముదల కృష్ణారావు, ఏలియా, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

- కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడు
- ప్రజలకు ఏమి చేయాలో మ్యానిఫెస్టో తయారు చేసుకుని కృషి చేస్తున్న విజన్ ఉన్న లీడర్
- రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు



**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడు అని, ప్రజలకు ఏమి చేయాలో మ్యానిఫెస్టో తయారు చేసుకుని కృషి చేస్తున్న విజన్ ఉన్న లీడర్ అని, రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తిలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో భారత జాతీయ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఎడవల్లి కృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎడవల్లి మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శి కూడా రాహుల్ పనిచేశాడని, ఆమేధీ నియోజకవర్గం నుండి 2004 నుండి 2019 వరకు లోక్ సభ సభ్యునిగా పనిచేశాడని, 2019లో వాయానాడ్ నుండి లోక్ సభ సభ్యుడైనాడని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో రెండవ అతి ఎక్కువ ర్యాంక్ సాధించిన సభ్యుడు రాహుల్ అని కొనియాడారు. మన జన నేత రాహుల్ గాంధీ దేశం కోసం దేశ ప్రజల కోసం చేసిన సుదీర్ఘ హత్ సే హత్ జోడో పాదయాత్ర దేశ చరిత్రలో మిగిలిపోతుందని, బి.జే.పి ప్రభుత్వం ప్రజలను ఎన్ని రకాలుగా ఇబ్బంది పెడుతుందనే విషయాలను పాదయాత్రలో ప్రజలు రాహుల్ గాంధీ దగ్గర వారి గోడు వెళ్లబోసుకున్నారని తెలిపారు. వారి బాధలు కష్టాల్లో పాలుపంచుకొని వారికి ఏమి బాధ పడకండి రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ మి కష్టాలు అన్నీ తొలగిపోతాయినీ వారికి భరోసా కల్పిస్తూ ముందుకు సాగింది కాశ్మీర్ నుండి కన్యాకుమారి దేశం లో ఎవరు కూడా చేయని సుదీర్ఘ హత్ సే హత్ జోడో పాదయాత్ర చేసిన ఘనత కేవలం రాహుల్‌కి మాత్రమే దక్కిందన్నారు. ఈ యాత్రలో రాహుల్ అనేక విషయాలు ప్రజల దగ్గర తెలుసుకొని ఏంటి నా దేశ ప్రజలకు ఇన్ని కష్టాల అని కుమిలిలోపోయడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఏమి చేయాలి అని ఒక మ్యాన్ ఫెస్ట్ ఏర్పాటు చేసుకుని తప్పకుండా అమలు చేయాలని ఒక దృడ సంకల్పంతో ఉన్నారన్నారు. దానికి ఉదాహరణ మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తర్వాత ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నాయకత్వంలో అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయంనీ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ఐఎన్‌టియూసీ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, నాయకులు జెలిల్, మాజీ యస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గిన్నరపు నాగేందర్, బీసీ సెల్ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మిదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పట్టణ మైనార్టీ మహిళ అధ్యక్షురాలు జెరీన, కాంగ్రెస్ నాయకులు సుబ్బా రెడ్డి, కలిపాక సత్యనారాయణ, ఐఎన్‌టియూసీ నాయకులు ఆల్బర్ట్, సైమన్, బొజ్జ వెంకటస్వామి, రాముర్తి, పట్టణ నాయకులు జంపాల సారంగా ఫణి, నాగేశ్వరావు, వెలేటి వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, మొద్దు శ్రీనివాస్, కొమరయ్య, లీగల్ సెల్ నాయకులు అరకల కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు నియోజకవర్గంలో
# బిఎస్పీ జెండా ఎగిరేస్తాం

- బహుజన రాజ్యాధికారం బిఎస్పీతోనే సాధ్యం
- రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్

**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

ఇల్లందు నియోజకవర్గంలో బిఎస్పీ జెండా ఎగిరేస్తామని, బహుజన రాజ్యాధికారం బిఎస్పీతోనే సాధ్యమని రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ అన్నారు. ఇల్లందు నియోజకవర్గ బూత్ కమిటీల సమీక్ష సమావేశం పెన్షనర్స్ భవరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయాకరన్ మావయ్య గారు, ఐతరాజు అభియెంధర్ గారు జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర గారు, నియోజకవర్గ అధ్యక్షులు తచోడి సత్యనారాయణ, ఇన్చార్జ్ బాదావత్ ప్రతాప్, జిల్లా, నియోజకవర్గ మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ గారు మాట్లాడుతూ ఇల్లందు గడ్డమీద బీఎస్పీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని ఐదు మండలాల కమిటీలు,బూత్ కమిటీలు మంచిగా వేశారు అన్నారు. నియోజకవర్గంలోని బీఎస్పీ నాయకులు బాగా కష్టపడుతున్నారు. ఈ విధంగానే ఇంకా కష్టపడితే వచ్చే ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగిరే తీరుతుంది అన్నారు. స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలు, అవినీతి పాల్పడి ప్రజల విశ్వాసాలు కోల్పోయారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు గిరిజనుల పక్షాన అసెంబ్లీలో ఒక్కసారి కూడా మాట్లాడలేదు దొరలకి ఉడగం చేస్తున్నారన్నారు. ఇక్కడి ప్రజలు ఎంతో చైతన్యవంతులు కచ్చితంగా బీఎస్పీ వైపు మొగ్గ చూపుతున్నారన్నారు. గత పాలకులతో విసిగిపోయి ఉన్నారు. మన బ్రతుకులు మారాలంటే మన అమూల్యమైన ఓటును బీఎస్పీకి వేయాలన్నారు. మిగతా పార్టీలు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ వల్ల మన బ్రతుకులు ఒక బీఎస్పీ తోనే సాధ్యమన్నారు.బహుజన రాజ్యంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉన్నతమైన జీవిత ప్రమాణాలతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాడిద దామోదర్ శేషు జిల్లా మహిళా కన్వీనర్ బండి రమణి జిల్లా కార్యదర్శి లేతాకుల కాంతారావు శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యక్షులు సత్యనారాయణ దొర,రాయల శ్రీనివాసరావు, గోపీనాథ్ మండల, బూత్ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.








## సంబురంగా హరితోత్సవం..

### చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే వనమా, కలెక్టర్

**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సం.ములు నిండి 10వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలలో భాగంగా "తెలంగాణ హరితోత్సవం" రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమము పురస్కరించుకొని చైర్ పర్సన్ అధ్యక్షతన ముఖ్య అతిథులు శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరు అనుదిప్ దురిసేట్టి సోమవారం ఉదయం గం.9.00 లకు రామవరం ఏరియా నందు గల రామచంద్ర జూనియర్ కాలేజి ప్రాంగణము నందు మొక్కలు నాటే కార్యక్రమము నిర్వహించడం జరిగినది. "తెలంగాణ హరితోత్సవం" కార్యక్రమమును గౌరవ శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు, అనుదిప్ దురిసేట్టి, కలెక్టరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మొక్కలు నాటడం జరిగినది మరియు మొక్కలు పెంచడం వలన పర్యావరణ సమతుల్యతను పెంచవలసినదిగా తెలుపడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరు అనుదిప్ దురిసేట్టి, మున్సిపల్ ప్రత్యేక అధికారి, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ వేల్పుల దామోదర్, వార్డు సభ్యులు, జి.రఘు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కార్యాలయ ఇన్ డోర్ - అవుట్ డోర్ సిబ్బంది, పారిశుధ్య వర్కరులు, మోప్మా సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్‌లు ప్రతి ఒక్కరు మొక్కలను నాటారు.





## జిఎం షాలంరాజుకి స్వాగతం పలికిన కాపుకృష్ణ

**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా ఎల్లందు నుండి కొత్తగూడెం ట్రాన్స్ పర్ ఐ ఛార్జ్ తీసుకోవటానికి జిఎం ఆఫీసుకు వచ్చిన జిఎం షాలంరాజుకి జిఎం ఆఫీసులో బొకే శాలువాతో స్వాగతం పలికిన టిబిజికెఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ. వీరి వెంట జిఎం కమిటీ సభ్యులు జోసెఫ్, బ్రాంచి సెక్రెటరీ భీముడు, సూరిబాబు,రమణ,గురుస్వామి, కృష్ణ,షెరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుని

# జన్మదిన వేడుకలు..

- ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు సహకారం అందించాలి
- లక్ష్మీదేవిపల్లి మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్



**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరు.శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మేకల జ్యోతి రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి జుంకిలాల్ మాట్లాడుతూ కొత్తగూడెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొదుమూరు.శ్రీనివాసరావు జన్మదిన సందర్భంగా తన దత్త పాఠశాల అయిన ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు అందించాలని శ్రీనగర్ కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్, శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్ళగానే స్పందించి తన దాతృత్వాన్ని చాటుకొని వెంటనే వాటిని పాఠశాలకు అందించడం హర్షణీయమని ప్రతి ఒక్కరు పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవ శుభదినాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేతనందించాలని పిలుపునిచ్చారు. గతంలో కూడా ఇంద్రనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దాతల సహకారంతో అనేక సౌకర్యాలు కల్పించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పునెం.నాగేశ్వరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ చంద్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ పళ్లపోతు.శ్రీనివాస్, ఆర్యవైశ్య ప్రముఖులు కంభంపాటి.రమేష్, పల్లబోతు సాయిబాబా, ఫారెస్ట్ వెంకటేశ్వరరావు, వేమిషెట్టి.శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ భాష, కొట్టి. వెంకటేశ్వరరావు, ఐకి. సత్యనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# టీబీజీకేస్ ఆధ్వర్యంలో ఘనంగా

# జీఎం వీడ్కోలు సన్మాన సభ



**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియాలోని జి.ఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు జనరల్ మేనేజర్ జక్కం రమేష్ "వీడ్కోలు సన్మాన సభ" టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధ్యక్షతన టీబీజీకేస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జీఎం కొత్తగూడెం ఏరియా నుండి పదోన్నతిపై కార్పొరేట్ వెళ్తున్న సందర్భంగా పూల బొకేలు, పూలదండలతో, శాలువలతో ఘనంగా సన్మానించారు. వీరితోపాటు ఎస్.ఓ,టు.జి.ఎం, కోటిరెడ్డి, ఏజిఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ జి.ఎం అనతి కాలంలోనె ఉత్పత్తి, ఉత్పాదకతలో కొత్తగూడెం ఏరియాని ముందు వరుసలో ఉంచడంలో విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్స్, గుండా రాయలింగు, పోదిల శ్రీనివాసరావు, ఈ.మోహన్ రెడ్డి, విప్లవ్, జల్లి కిరణ్, ట్రెజరర్, గోపు కుమార్ స్వామి, జి.ఎం కమిటీ రాజేశ్వరరావు బ్రాంచ్ కమిటీ నంబర్స్, నిమ్మల రాజేశ్వరరావు, భీముడు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎం.డి సత్తార్ పాష,శనిగరపు కుమార్, కే.నట్రాజ్, మురళీకృష్ణ, ఇన్చార్జి ఫిట్ సెక్రటరీలు సంజయ్, ఉపేంద్ర చారి, బాలేరు, హనోక్రాజ్, శంకర్ బాబు, నాయకులు లిక్కి చంద్రశేఖర్, రాజేష్, రాజశేఖర్, చిరంజీవి, బాలాజీ, ఐ.వి రెడ్డి, లక్ష్మీనారాయణ, రవీందర్, నరేందర్, చంద్రమోహన్, రమేష్, శ్రీహరి, ఖాజా పాషా, భాస్కర్, భానుకమల్, గిరిబాబు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత ప్రధాని రాహుల్

- టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ




**శామ్, జూన్19(కెరటం ప్రతినిధి)**

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ 54వ జన్మదినోత్సవం సందర్భంగా టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ శుభాకాంక్షలు తెలుపుతూ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించి పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంచారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ భారత దేశానికి సేవ చేసిన గొప్ప కుటుంబం నుండి వచ్చిన నిగర్వి, పోరాట యోధుడు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ అని, విష రాజకీయాలతో నిండిన ప్రస్తుత దేశ, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనను ఎండకడుతు దేశాన్ని ఏకం చేసే ప్రయత్నం చేస్తూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సుధీర్ఘ పాదయాత్రను చేసి ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్న గొప్ప వ్యక్తి అని, ఎన్నో త్యాగాలను చేసిన కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి పదవులకు ఆశపడని గొప్ప మనసు కలిగిన వ్యక్తి అని,కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన, తనని అన్యాయంగా ఎంపీ పదవి నుండి తప్పించిన చెక్కుచెదరని ఆత్మ విశ్వాసంతో పార్టీనీ ముందుకు తీసుకెళ్తున్న సాహసి అని అన్నారు. భవిష్యత్తులో కేంద్రంలో మిగతా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకువచ్చి ప్రస్తుతం ఉన్న అధికార పార్టీల నుండి ప్రజలకు విముక్తిని కలిగించడం కోసం శ్రమిస్తున్న వ్యక్తి ఇలాంటి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరుకుంటున్న అని అన్నారు. ఐఎన్టియూసీ రాష్ట్ర కార్యదర్శి జలీల్, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు,మండల అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు చాంద్ పాష, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు, మండల అధ్యక్షుడు కట్టా సోమయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# గ్లామరస్ హీరోయిన్ నిధి అగర్వాల్ చేతుల మీదుగా దిఎలైట్ హెూటల్ ప్రారంభం!!

**హైదరాబాద్,జూన్19(కెరటం ప్రతినిధి)**

గచ్చిబౌలి రోడ్‌లోని ఓల్డ్ హాఫీజ్ పేట్‌లో ప్రముఖ హీరోయిన్ నిధి అగర్వాల్ చేతుల మీదుగా ది ఎలైట్ హెూటల్ గ్రాండ్‌గా ప్రారంభమైంది. బి.శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, టి. జగదీశ్వర్ రెడ్డి, వి. విష్ణువర్ధన్‌రెడ్డిలు నిర్వహిస్తోన్న ఈ హెూటల్ ప్రారంభోత్సవానికి మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు , ప్రముఖ దర్శకులు సంపత్ నంది, విరూపాక్ష దర్శకులు కార్తిక్ దండు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. దిఎలైట్ హెూటల్ ప్రారంభించిన అనంతరం నిధి అగర్వాల్ మాట్లాడుతూ...ది ఎలైట్ హెూటల్ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉంది. హెూటల్ చూడటానికి చాలా బావుంది. ఇందులో ఫుడ్ కూడా చాలా టేస్టీగా ఉంది. ఇక మీదట నేను ఎప్పుడూ హైదరాబాద్ వచ్చినా ఇదే హెూటల్ లో స్టే చేస్తాను. ది ఎలైట్ హెూటల్ వారు ఇంకా ఎన్నో హెూటల్స్ ప్రారంభించాలని కోరుకుంటూ హెూటల్ అధినేతలు బి.శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణా రెడ్డి, టి.జగదీశ్వర్ రెడ్డి, వి.విష్ణువర్ధన్‌రెడ్డికు నా శుభాకాంక్షలు అన్నారు. మంచిర్యాల్ ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ...ది ఎలైట్ హెూటల్ యాజమాన్యం వారు బాగా కావాల్సిన వారు కావడంతో ఈ కార్యక్రమానికి వచ్చాను. ఈ హెూటల్ మంచి సక్సెస్ కావాలని కోరుకుంటూ హెూటల్ అధినేతలకు నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాన్నారు.